www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## పరస్పర అంగీకారంతో శారీరక బంధం తప్పుకాదు

• సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

2లో..



| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 20 | మంగళవారం, 9 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 20 | TUESDAY, JUNE 9, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



# గుజరాత్‌కు గులాంగిరీ

• మెట్రో, మూసీ ప్రక్షాళనకు ఎందుకు అడ్డుకుంటున్నారు
• కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిలపై మండిపడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
• సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన
• రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 8:

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ.. గుజరాత్‌కు ఇంకెన్నాళ్లు గులాంగిరి చేస్తారని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రోకి కేంద్రం నుంచి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ నిధులు ఎందుకు తీసుకురారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బందని నిలదీశారు. గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంలుగా ఉంటారని ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్ మియాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రభుత్వానికి అండగా ఉంటామని మహిళలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్యాన్ని నియంత్రించకపోవడం వల్లే ఢిల్లీని పడావ్ పెట్టారని విమర్శించారు. ముంబైలో ట్రాఫిక్ జామ్, వర్షం వస్తే రోడ్లపైకే నీళ్లు వస్తాయని తెలిపారు. స్లమ్స్‌లో సదుపాయాలు లేక ముంబైలో నివసించే పరిస్థితి లేదని చెప్పారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యతో హైదరాబాద్‌కు కంపెనీలు వచ్చాయని ప్రస్తావించారు. ఎయిర్‌పోర్టుకు ఎన్నిగంటల్లో చేరుకుంటామో కూడా చెప్పలేమని అన్నారు. గతేడాది వారంపాటు నీళ్లలోనే చెన్నై ఉందని వివరించారు. కోల్‌కతా మిగతా 2లో..



# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో భారీ ప్రమాదం

## ద్రవరూప స్టీల్ లిక్విడ్ పడి 9మంది దుర్మరణం

• మరో ఏడుగురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు • మృతుల సంఖ్య పెరిగే అవకాశం? • ఘటన జరిగిన వెంటనే కార్మికులు, ఉద్యోగుల పరుగు
• ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి, అధికారులతో ఆరా
• హుటాహుటిన విశాఖ బయల్దేరిన హోంమంత్రి అనిత

విశాఖపట్నం, (వార్త వేదిక సూర్య)-జూన్8:


విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎసఎంఎస్‘2, ఎస్‌టీసీ‘3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కు ద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిపమాక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 9మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. గాయపడిన కార్మికులను వెంటనే సవిప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవలోహం ఎందుకు కిందపడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు మిగతా 2లో..

# సంక్షేమ రాజ్య నిర్మాణం.. ప్రజాప్రభుత్వ లక్ష్యం

• తెలంగాణలో 'నాలెడ్జ్' విప్లవం • రూ.110 కోట్లతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్
• రూ..25 కోట్లతో ఎస్సీ హాస్టల్ పునరుద్దరణ • ఉద్యోగాల నోటిఫికేషన్లతో పాటు ఉచిత డిజిటల్ కోచింగ్ • ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి


హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 8):

ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించేదిశగా కృత నిశ్చయంతో పని చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. లోయర్ ట్యాంక్ బండ వద్ద రూ.110 కోట్ల అంచనాలతో నిర్మించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, నింబోలి అడ్డా వద్ద రూ. 25 కోట్ల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్ కు సబంధించి స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ రెండు భవనాలకు సంబంధించి ఆర్థిక, మిగతా 2లో..




# ఘోర ప్రమాదం

• కాశీకి వెళ్తున్న నెల్లూరు బస్సు బోల్తా • ముగ్గురు యాత్రికుల దుర్మరణం • పలువురికి గాయాలు.. ఆస్పత్రికి తరలింపు • ఘటనపై సిఎం చంద్రబాబు మంత్రుల దిగ్భ్రాంతి • బీహార్ అధికారులతో మాట్లాడాలని సిఎం ఆదేశం



నెల్లూరు, (వార్త వేదిక సూర్య)-జూన్8:

నెల్లూరు జిల్లా నుంచి కాశీ క్షేత్రానికి వెళ్తున్న భక్తుల బస్సు బిహార్‌లో ఘోర ప్రమాదానికి గురైంది. ఔరంగా బాద్ వద్ద యాత్రికుల బస్సును ఒక లారీ బలంగా ఢీకొట్టిం ది. ఈ ప్రమాదంలో జిల్లాలోని సంగం, ఆత్మకూరు, దుత్తలూరు ప్రాంతాలకు చెం దిన ముగ్గురు భక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ౧౫మంది తీవ్రంగా గాయపడ్డారు. పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లిన తమ వారు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో బాధితుల స్వగ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుము కున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం ౪౩మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో సంగం గ్రామానికి చెందిన చౌడం హజరత్తయ్య (౬౦) ఉన్నారు. అలాగే నెల్లూరు మిలటరీ కాలనీ, దర్గామిట్ట ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డైవర్, ఈ యాత్రకు ఆర్గనైజర్‌గా వ్యవహరించిన పసుపులేటి వెంకటేశ్వ ర్లు (౬౩) ఉన్నారు. వీరితో పాటు ఆత్మకూరు వీవర్స్ కాలనీకి చెందిన తూమా పద్మావతి (౪౩) మృతి చెందారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి సహాయక చర్యలు చేప ట్టారు. బస్సు ప్రమాదానికి గురై న ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం మిగతా 2లో..






# మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

• 'సర్' ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు
• రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం • ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

న్యూఢిల్లీ, జూన్ 8: ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్టాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ మిగతా 2లో..

# బొగ్గు దిగుమతులు తగ్గించే యత్నం

• బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా భారత్ • మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు • ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు • గత 12 ఏళ్లుగా ప్రధాని మోడీ నిరంతర కృషితో పురోగతి • కోల్ రంగంలో సంస్కరణలతో 5లక్షల మందికి ఉపాధి • క్రిటికల్ మినరల్స్ కోసం అర్జెంటీనాతో ఒప్పందం • కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 8:

క్రమంగా విదేశాల నుంచి బొగ్గు దిగుమతులను తగ్గించే పనిలో ఉన్నామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నూతన భారత నిర్మాణంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి వారం బొగ్గు ఉత్పత్తి, సరఫరాపై ప్రధాని మోదీ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గతంలో రూ.1.89లక్షల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందని కాగ్ నివేదిక ఇచ్చింది. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన కోల్ మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక బొగ్గు రంగంలో కీలక సంస్కరణలు తీసుకొచ్చాం అన్నారు. ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. గతంలో బొగ్గును చైనా, ఆస్ట్రేలియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకునేవాళ్లం. అయితే ఇప్పుడు ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి తగ్గించే మిగతా 2లో..

# ఎబోలా వ్యాప్తిపై ఆరోగ్య శాఖ అప్రమత్తం

• విదేశీ ప్రయాణికుల రాకపై ప్రత్యేక నిఘా
• ఎబోలా లక్షనాలు ఉంటే గుర్తించి గాంధీకి తరలింపు • వ్యాధి లక్షణాలు ఉంటే సమాచారం ఇవ్వాల్సిందే • అధికారులతో సమీక్షించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్8:

కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో.. రాష్ట్రంలో చేపట్టిన ముందస్తు జాగ్రత్తలు, పర్యవేక్షణ చర్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, ఎమర్జన్సీ రెస్పాన్స్ సిస్టమ్, తదితర అంశాలపై ఆరోగ్యశాఖ మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
9 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 19
Follow:

## మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

(మొదటి పేజీ తరువాయి)

విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉం దని అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవస రమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యా లు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎసఎమఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మదేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, బ్రివన్ థోల్ ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

## ఎబోలా వ్యాప్తిపై ఆరోగ్య శాఖ అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సెక్రటేరియట్‌లో సవిక్ష చేశారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చే దేశ, విదేశీ ప్రయాణికులపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. శంషాబాద్ విమానాశ్రయంలో అమలులో ఉన్న స్క్రీనింగ్, సర్వైలెన్స్ వ్యవస్థలను మరింత బలోపేతం చేశామని తెలిపారు. ప్రభావిత దేశాల నుంచి వచ్చిన ప్రయాణికుల వివరాలను సేకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని 21 రోజుల పాటు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అనుమానిత లక్షణాలు కనిపించిన వారిని వెంటనే గుర్తించి, గాంధీ హాస్పిటల్‌లో ఐసోలేషన్‌లో ఉంచుతున్నామని తెలిపారు. ఇప్పటివరకూ ఇద్దరు అనుమానితులను గాంధీలో ఐసోలేషన్‌లో ఉంచి, వారి సాంపిల్స్‌ను టెస్టుల కోసం పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించగా.. అక్కడ చేసిన టెస్టుల్లో వారి ఇద్దరికీ వైరస్ నెగిటివ్ వచ్చిందని మంత్రికి వివరించారు. సీఎంఆర్ సూచన మేరకు వారి సాంపిల్స్‌ను మరోసారి సేకరించి టెస్టుల కోసం పూణెలోని ఎనఐవీకి పంపించామని చెప్పారు. రెండోసారి నెగిటివ్ వస్తే, వారిని ఐసోలేషన్‌లో నుండి డిశ్చార్జ్ చేస్తామన్నారు. అనుమానిత సాంపిల్స్ సేకరణ, టెస్టులు చేయడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని మంత్రి సూచించారు. ఆరోగ్యశాఖకు అవసరమైన సహకారం అందించాలని సీసీఎంబీ డైరెక్టర్‌ను మంత్రి కోరారు. ఐసీఎంఆర్ నుంచి ఎబోలా టెస్టింగ్ కిట్లు వచ్చాయని, టెస్టులు చేయడం ప్రారంభించామని సీసీఎంబీ డైరెక్టర్, డాక్టర్ వినయ్ నందికూరి తెలిపారు. సాంపిల్ వచ్చిన వెంటనే టెస్టులు చేసి, ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇస్తామని ఆయన వివరించారు. విదేశాల నుంచి వచ్చే కొంత మంది ప్రయాణికులు తమకు ఇచ్చిన అడ్రస్‌లో ఉండడం లేదని అధికారులు మంత్రికి తెలిపారు. ఈ అంశంపై మంత్రి సీరియస్‌గా స్పందించారు. ఎబోల ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు తమ చిరునామా, ఫోన్ నంబర్ తదితర వివరాలను కచ్చితంగా, సక్రమంగా అందించాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. తప్పు సమాచారం ఇచ్చే వారిపై ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ సహా వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. తప్పుడు సమాచారం అందించినట్లయితే చట్టపరమైన చర్యలు, కేసుల నమోదు వంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందనే విషయాన్ని శంషాబాద్ విమానాశ్రయంలోనే ప్రయాణికులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి సూచించారు. విదేశీ ప్రయాణికులతో సమర్థవంతంగా కమ్యునికేట్ చేసేందుకు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యనివర్సి టీ సహకారం తీసుకోవాలని మంత్రి ఆదేశిం చారు. కాంటాక్ట్ ట్రేసిం గ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వ హించేందుకు ఆరోగ్యశాఖ, జీహెచఎంసీ, విమానాశ్రయ అధికారులు, పోలీసు శాఖ తదితర విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఎబోలా వ్యాధి నివారణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని అన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటూ..
# గుజరాత్‌కు గులాంగిరీ

(మొదటి పేజీ తరువాయి)




శాంతిభద్రతల గురించి చెప్పాల్సిన అవసరమే లేదని తెలిపారు. ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ఒక్కటే నగరంగా ఉంటే అనేక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పరిపాలనలో సమస్యలు తలెత్తకుండా 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. అమెరికా సిలికాన్ వ్యాలీతో మన సైబరాబాద్ పోటీపడుతోందని ఉద్ఘాటించారు. గ్రేటర్ చుట్టూ నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తెలంగాణలో 8 మంది ఎంపీలను ప్రజలు గెలిపించారని తెలిపారు. మెట్రో, మసీ ప్రక్షాళనకు అనుమతులు ఎందుకు తేవట్లేదని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి ఎంతలడాయి మనిషి అనేది అందరికీ తెలుసునని విమర్శించారు. కిషన్‌రెడ్డి డ్రామాలు ఆపాలని ఎద్దేవా చేశారు. తెలంగాణతో మహారాష్ట్ర సీఎం చర్చలకు రాకుండా.. అడ్డుకుంటున్నది బీజేపీనేనని ఆగ్రహించారు. సబర్మతి అద్భుతమన్న బీజేపీ నేతలు.. మసీ ప్రక్షాళన చేయరా అని ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత ఒకాయన ఫామ్‌హౌస్‌కు వెళ్లారని విమర్శించారు. పదేళ్లపాటు కేసీఆర్, 12 ఏళ్లలో మోదీ ఏం చేశారో అసెంబ్లీలో చర్చిద్దామని.. బీఆరఎస్, బీజేపీ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎకరం రూ. 200 కోట్లు పలుకుతున్న ప్రాంతంలో మౌలిక వసతులు అవసరమని చెప్పుకొచ్చారు. కార్పొరేట్ ఆఫీస్‌ల మాదిరిగానే కార్పొరేషన్ ఆఫీస్ నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఎక్కడ నివసించేవారికి అక్కడే ఇళ్లు కట్టి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.1,674.74కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. మియాపూర్‌లో రూ.161కోట్లతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ. 530కోట్లతో మియాపూర్ చౌరస్తాలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే రూ.308కోట్లతో శేరిలింగంపల్లి ఆర్వోబీ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టారు. రూ.65.53 కోట్లతో నిర్మించిన బాచుపల్లి ఫ్లైవర్‌కు సీఎం రేవంత్ ప్రారంభోత్సవం చేశారు. రూ.229 కోట్లతో ఓఆరఆర్‌కు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డు కోసం ప్రధాన వంతెన నిర్మాణం, ఓఆరఆర్ నుంచి కొత్త సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. రూ.110కోట్లతో శంకర్‌పల్లి రోడ్ నుంచి మణికొండ వరకు పైప్ లైన్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. రూ.29.25కోట్లతో కొల్లూరు ఇంటర్‌చేంజ్ సవిపంలోని రెండు రైల్వే ఓవర్ హెడ్స్ వరకు నాలుగు లేన్ల అప్రోచ్ ర్యాంపుల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు. రూ.26.50 కోట్లతో నానక్‌రామ్‌గూడ నుంచి గచ్చిబౌలి వరకు ఓఆరఆర్ ఎడమ వైపు ఉన్న ప్రధాన క్యారేజ్ వే విస్తరణకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికీ భూమిపూజ చేశారు. రూ.14.40కోట్లతో మాదాపూర్, నానక్‌రామ్‌గూడలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణానికి సీఎం రేవంత్ కొబ్బరికాయ కొట్టారు. అనంతరం మియాపూర్‌లో 'ప్రజాపాలన' ప్రగతి ప్రణాళిక' బహిరంగ సభలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సభకు మంత్రి శ్రీధర్ బాబు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఎమెల్యేలు అరికెపూడి గాంధీ, మాల్ రెడ్డి రంగారెడ్డి, నవీన్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# బొగ్గు దిగుమతులను తగ్గించే యత్నం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నాం అని వివరించారు. అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం చేస్తున్నాం. ఈనెల 11న ప్రైవేట్ కంపెనీలతో చర్చిస్తాం. 2028 నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మసేస్తాం. క్రిటికల్ మినరల్స్ మిషన్ ప్రయోగానికి రూ.1,500 కోట్లు కేటాయించాం. 24 క్రిటికల్ మినరల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్స్ బ్లాక్స్ తీసుకున్నాం అని కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా దేశ అభివృద్ధి కోసం అనేక కీలక సంస్కరణలు అమలు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు. గతంలో బొగ్గు రంగం అవినీతి, అక్రమాలు, అరకొర నిధులతో ఇబ్బందులు ఎదుర్కొనేదని, కానీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ రంగం పూర్తిగా రూపాంతరం చెందిందన్నారు. కోల్ రంగంలో సంస్కరణల ఫలితంగా దేశవ్యాప్తంగా సుమారు ఐదులక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని కిషన్ రెడ్డి వెల్లడించారు. యపీఏ ప్రభుత్వ హయాంలో బొగ్గు కేటాయింపుల వ్యవహారంలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయని.. అప్పటి కేంద్ర బొగ్గు మంత్రి జైలుకు వెళ్లిన పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ప్రస్తుతం కోల్ రంగం పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో బొగ్గు వినియోగంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందని, దేశ విద్యుత్ ఉత్పత్తిలో 72శాతం బొగ్గుపైనే ఆధారపడి ఉందని మంత్రి వివరించారు. ఈ ఏడాది దేశం ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మైలురాయిని చేరుకుందని తెలిపారు. ప్రస్తుతం దేశ అవసరాలకు సరిపడేలా 80 రోజుల బొగ్గు నిల్వలు అందుబాటులో ఉన్నాయని, విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలగకుండా కోల్ సంస్థలు పనిచేస్తున్నాయని చెప్పారు. స్టీల్, ఎరువుల పరిశ్రమలతో పాటు అనేక రంగాలకు బొగ్గు కీలక ముడి పదార్థమని పేర్కొన్న కిషన్ రెడ్డి, గతంలో విదేశాల నుంచి భారీగా బొగ్గు దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు దేశీయ ఉత్పత్తి పెరగడంతో దిగుమతులు గణనీయంగా తగ్గాయని తెలిపారు. మైనింగ్ ప్రాంతాల్లో రైల్వే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూ రవాణా ఖర్చులు తగ్గించే చర్యలు చేపడుతు న్నామని చెప్పారు. క్రిటికల్ మినరల్స్ విషయంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పోటీ నెలకొందని, వాటి కోసం దేశాధినేతలను కూడా కిడ్నాప్ చేసే స్థాయికి పరిస్థితులు వెళ్లాయని ఆయన వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌కు ఒక పొరుగు దేశం కీలక ఖనిజాల సరఫరాను నిలిపివేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో క్రిటికల్ మినరల్స్‌లో స్వయం సమృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తోందన్నారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల్లో కూడా కీలక ఖనిజాల సరఫరాపై వివిధ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని చెప్పారు. కోల్ ఆధారంగా సింథటిక్ గ్యాస్ తయారీపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయంగా ఇరాన్, అమెరికా ఉద్రిక్తతల వంటి పరిస్థితుల వల్ల ఇంధన దిగుమతులపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ వనరుల అభివృద్ధి అవసరమని అన్నారు. దేశంలో 187 బొగ్గు గనులు ఉన్నాయని, వినియోగం పూర్తయిన గనులను శాస్త్రీయ పద్ధతుల్లో మసివేస్తున్నామని మంత్రి తెలిపారు. మసివేసిన గనుల్లో పెద్ద ఎత్తున వృక్షారోపణ, పర్యాటక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ గనులను ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని, గిన్నిస్ బుక్ రికార్డుకు కూడా ప్రయత్నిస్తు న్నామని వెల్లడించారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ నిధుల విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. గనుల ప్రభావిత గ్రామాల అభివృద్ధికి 2శాతం నిధులు కేటాయించాలని చట్టం చేసినప్పటికీ, ఆ నిధులను జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆరోపించారు. కలెక్టర్లను అడిగితే కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదనే సమాధానం వస్తోందని చెప్పారు. సింగరేణి కాలరీస్ వ్యవహారాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని పేర్కొన్న ఆయన, గతంలో డీఎంఎఫ్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు. సింగరేణి ఉద్యో గులకు ఆర్థిక భద్రత కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

# సంక్షేమ రాజ్య నిర్మాణం..
# ప్రజాప్రభుత్వ లక్ష్యం


(మొదటి పేజీ తరువాయి)

పాలనపారమైన అనుమతులు మంజూరయ్యాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ భవనాలు కేవలం భౌతికంగా కనపడేటువంటి ఒక కట్టడాలు మాత్రమే కాదు.. వేలాదిమంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక దేవాలయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ బలమైన సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించ తలపెట్టిన 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర' స్థలాన్ని, ఆ తర్వాత కాచిగూడలోని 'నింబోలిఅడ్డా హాస్టల' ప్రాంగణాన్ని సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ట్యాంక్‌బండ్ దగ్గర సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, మరో 10 అంతస్తులతో నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అవతేకాక నింబోలిఅడ్డా వద్ద మదు అంతస్తులతో హాస్టల్ భవనాల నిర్మాణం దళిత, నిరుపేద వర్గాల చిరకాల వాంఛ అని చెప్పారు. ఈ భవనాలను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో జ్ఞానం పొందాలనుకునే అందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడతాయని చెప్పారు. ఈ భవనాల నిర్మాణంకు సంబంధించి ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఫైనాన్స్ క్లియరెన్స్ చేసి పంపించడం జరిగిందన్నారు. నాలెడ్జ్ సెంటర్ లో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్‌లో విజ్ఞానాన్ని పంచే అత్యుత్తమ వేదికలగా నిలుస్తాయనే అశాభవాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇక్కడ నిర్వహించే కార్యకలాపాలను డిజిటల్ వ్యవస్థతో మారుమల ప్రాంతాలకు చేర్చేలా బలమైన సాంకేతిక వ్యవస్థను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము చాలా స్పష్టంగా చెప్పాము.. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్‌ను నిర్మిస్తున్నట్లు ప్రకటించామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేరయ్యేలా ఇవి ఉండబోతున్నాయి. భవిష్యత్తులో ఆయా శాసనసభ నియోజకవర్గాల్లోనే, అక్కడే వాళ్లకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ లెక్చరర్స్ ఇక్కడి నుంచి పాఠాలు చెబుతుంటే.. ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు ఉన్నచోటనుంచే కదలకుండా కోచింగ్‌ను పొందేలా ఈ సెంటర్లను ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు చెప్పారు. నాలెడ్జ్ సెంటర్ కేవలం ఒక భవనం మాత్రమే కాదని, కోట్లాది మంది విజ్ఞానాన్ని పెంపొందించుకునే ఒక నిరంతర విద్యా వేదికగా ఆయన అభివర్ణించారు. కూలీ నాలీ చేసుకునే తల్లిదండ్రులు, వ్యవసాయం చేసుకునే కుటుంబాలు, మధ్యతరగతి చిన్న వ్యాపారుల పిల్లలు.. పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్ వచ్చి ఇక్కడ వసతి ఖర్చుల భారాన్ని మోయలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ముందుచూపుతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడమే కాకుండా, నిరుద్యోగులు ఆయా ఉద్యోగాలను సాధించేలా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని ఈ నాలెడ్జ్ సెంటర్ ద్వారా అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఈ ప్రధాన సెంటర్ నుంచి బెస్ట్ లెక్చరర్స్ చెప్పే పాఠాలను.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో నిర్మించబోయే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో, డిజిటల్ వ్యవస్థ ద్వారా విద్యార్థులు నేరుగా వీక్షించేలా ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు వివరించారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించే ఈ భవన సముదాయంలో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక కాన్ఫరెన్స్ హాళ్లు ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులతో ఇక్కడ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాత నిర్మాణాన్ని పూర్తిగా తొలగించడం కోసం రూ.5 కోట్ల నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం 2016 లోనే దీనికి శంకుస్థాపన చేసినప్పటికీ వివిధ కారణాల వల్ల నిర్మించలేకపోయిందన్నారు. మా ప్రజా ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో ఈ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి సంకల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ. 110 కోట్లని, ఈ ఏడాదే పనులు వేగంగా జరగడానికి బ్జడెట్ లోనే రూ.50 కోట్లను కేటాయించినట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమ ఆర్కిటెక్చర్, బెస్ట్ డిజైన్స్‌తో ఈ భవనాన్ని నిర్మించాల్సిందిగా సంక్షేమ శాఖకు ఆయన సూచించారు. ఉమ్మడి రాష్ట్ర కాలం నుంచి ఎంతో మంది పేద విద్యార్థులకు ఆశ్రయమిచ్చి, ఉన్నత ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దిన కాచిగూడలోని 'నింబోలి అడ్డా హాస్టల'ను పూర్తిగా ఆధునికీకరణ చేయబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి ప్రకటించారు. బ్జడెట్ సమావేశాల్లోనే ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ హాస్టల్‌కు 'బాబు జగ్జీవన్ రామ్ నాలెడ్జ్ సెంటర' గా నామకరణం చేస్తున్నట్లుగా చెప్పారు. ఇక్కడ కూడా విజ్ఞానాన్ని వ్యాప్తి చేసేలా మరొక అద్భుతమైన నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమై ముందుకు వెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ పనులన్నింటినీ మరింత మెరుగ్గా ముందుకు తీసుకెళ్లడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలపై మేధావులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు ఎవరైనా సరే తమ విలువైన సలహాలు, సూచనలను నిరభ్యంతరంగా సంక్షేమ శాఖా మంత్రికి ఇవ్వవచ్చని చెప్పారు. ఈ పర్యటనలో సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ దీపక్ జాన్, ఇతర సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పరస్పర అంగీకారంతో శారీరక బంధం తప్పుకాదు

హైదరాబాద్/న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)-జూన్ 8: వ్యక్తిగత స్వేచ్ఛ, నైతికతకు సంబంధించి దేశ అత్యున్నత న్యా యస్థానం మరో సంచలన తీర్పును వెలువరించింది. ఇద్ద రు మేజర్లు పరస్పర అంగీకారంతో శారీరక సంబంధం పెట్టు కుంటే దానిని చట్టపరంగా తప్పుగా చూడలేమని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. కేవలం వ్యక్తిగత సంబంధాల ఆధా రంగా ఓ వ్యక్తి క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమని, అది వారికి రా జ్యాంగం కల్పించిన హక్కు అని తేల్చి చెప్పింది. తెలంగాణకు చెందిన ఓ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్ పోస్టింగ్ వివాదంపై విచా రణ సందర్భంగా సుప్రీం కోర్టు ఇవాళ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు చెందిన గాజుల తిరుపతి అనే వ్యక్తి ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. అయితే, 2014లో అ తడు ఓ యువతితో శారీరక సంబంధం పెట్టుకున్నాడనే ఆరోపణలు వచ్చాయి. దీంతో తిరుపతి ప్రవర్తన సరిగ్గా లేదంటూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అతడికి పోస్టింగ్ ఇవ్వడానికి నిరాకరిస్తూ నియమక పత్రాన్ని కూడా ఇవ్వలేదు. అయితే, అభ్యర్థి తిరుపతి తనకు పోస్టింగ్ ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మా సనం అభ్యర్థి తిరుపతికి అనుకూలంగా తీర్పునిచ్చింది. ఇద్దరు మేజర్లు తమ పరస్పర అంగీకారంతో శారీరక బంధాన్ని కలిగి ఉంటే, దానిని నేరంగా పరిగణించలేమని.. ప్రేమల్లో ఉన్న ప్ర తి బంధం పెళ్లి వరకు వెళ్లకపోవచ్చని, అందులో ఏముందని కోర్టు స్పష్టం చేసింది. ఒకే ఒక్క రీజన్‌తో వ్యక్తి నడవడిక, క్యారె క్టర్‌పై నెగటివ్‌గా ముద్ర వేయలేమని.. నైతికత, చట్టం వేర్వేర ని, వ్యక్తిగత ఇష్టాయిష్టాలు ఉద్యోగ అర్హతలను శాసించలేవని ధర్మాసనం అభిప్రాయపడింది. వాదనల అనంతరం సుప్రీం కోర్టు గాజుల తిరుపతికి తక్షణమే పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేయాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించింది. అదే విధంగా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని పోలీస్ రిక్రూట్‌మెంట్ తరఫు న్యాయవాదికి ధర్మా సనం చీవాట్లు పెట్టింది. తిరుపతి కేసులో తాజాగా వెలువడిన చారిత్రాత్మక తీర్పుతో దేశవ్యాప్తంగా క్యారెక్టర్ వెరిఫికేషన్ నిబంధనలపై సరికొత్త డిబేట్ మొదలైంది.

## విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం



(మొదటి పేజీ తరువాయి)

సేకరిస్తున్నారు. అధికారిక ని వేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సం ఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటన పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలపై అధికారుల తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సవిక్షించారు. కార్మికుల మృతిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అత్యుత్త మ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే అన్నిశా ఖలు సమన్వయంతో పనిచేసి సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి గల కార ణాలను సమగ్రంగా విచారించాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ప్ర మాదంపై వెంటనే స్పందించారు. విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రమాద స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం పర్యటనలో ఉన్నప్పటికీ, ప్రమాద సమాచారం అందిన వెంటనే హుటాహుటిన ఘటనా స్థలానికి హోంమంత్రి బయలుదేరారు.

## ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ప్రమా దంలో ముగ్గురు చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సీఎం సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడారు. క్షతగాత్రులకు అందుతోన్న వైద్యంపై ఆరా తీశారు. నెల్లూరు జిల్లా నుంచి 46 మంది యాత్రికులతో కాశీ వెళ్లిన ఈ బస్సు ఔరంగాబాద్ వద్ద మరో వాహనాన్ని బలంగా ఢీకొట్టిందని సీఎంకు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని, 15 మందికి గాయాలయ్యాయని వివరించారు. బిహార్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి బాధితులకు సాయం అందేలా చూడాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ప్రమాదం నుంచి బయటపడిన యాత్రికులను స్వస్థలాలకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సీఎం ఆదేశాల మేరకు బిహార్ ఉన్నతాధికారులతో పాటు అక్కడి స్థానిక ప్రభు త్వ యంత్రాంగంతో ఏపీ అధికారులు నిరంతరం సంప్రదింపు లు జరుపుతున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్ర యాణికులను గయాలోని అనుగ్రహ నారాయణ మగధ్ మెడి కల్ కాలేజ్ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులంతా క్షేమంగానే ఉన్నారని అధి కారులు తెలిపారు. యాత్రికులను స్వస్థలాలకు చేర్చే అంశంపై బిహార్ ప్రభుత్వంతో అధికారులు సంప్రదింపులు జరుపుతు న్నారు. జిల్లా యాత్రికుల మృతిపై మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ప్రమాద వార్తపై తక్షణమే స్పందించిన మంత్రి నారాయణ.. బిహార్ అధికారులతో అత్యవసర సంప్ర దింపులు జరిపారు. రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లా వా సుల మృతిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాం రతి చెందారు. జిల్లా యాత్రికుల మృతిపై విచారం వ్యక్తం చేశా రు. బిహార్ రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.






# నూతన మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

**- ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**

చౌటుప్పల్: వార్తా వేదిక సూర్య

కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డిని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా సోమవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆత్మీయ మిత్రుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, ఐతరాజు లింగస్వామి, ఊదరి స్వామి, ఐతరాజు శివ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీని మోడల్ సిటీగా మార్చడమే లక్ష్యం

**చైర్‌పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్**

**ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి చొరవ;**

**నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవు:**

**కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్**

చౌటుప్పల్ జూన్ 8 వార్తావేదిక సూర్య





మునుగోడు ఎమ్మెల్యే సహకారంతో చౌటుప్పల్ లో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సోమవారం 8, 17,18, 20వార్డులలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లి లో వార్డులలో విజయవంతంగా గ్రామసభ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దృష్టికి ప్రజలు వాటిలో నెలకొన్న సమస్యలు వివరించారు. అనంతరం పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ వార్డులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వార్డులలో ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పాటించాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పీఎం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటానని ప్రజలు వారి సమస్యలను తమ వద్దకు తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ.. ప్రజలు చెత్తను మున్సిపల్ చెత్త ఆటోకు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా బహిరంగ ప్రదేశాల్లో, రోడ్ల ఇరుపక్కలా, డ్రైనేజీలలో చెత్త వేస్తే లిలిరూ. 500 నుండి రూ. 5000 వరకు జరిమానాలి విధిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాసరెడ్డి, బుడ్డ సురేష్, బత్తుల జయమ్మ దాసు , చింతల ఉమామహేశ్వరి, ఎండి హన్ను బాయ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి బాబా షరీఫ్. షేక్ నా బిబి జానీ బాబు, గ్రంథాలయ చైర్మన్ ఎండి కరీం, హెల్త్ ఆఫీసర్ హెచ్ ఈ ఓ, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పోలీస్ సి.ఐ., వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ

# పేదల పక్షపాతి కామ్రేడ్ కొలుపుల మల్లేశం 36వ వర్ధంతి

**మల్లేశం సేవలు మరువలేనివి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. డి జహంగీర్**

యాదాద్రి భువనగిరి బ్యూరో జూన్ 8 వార్తా వేదిక సూర్య

పేద ప్రజలకు, కష్టజీవులకు అండగా నిలిచి వారి వైపు పోరాడిన గొప్ప వ్యక్తి, ప్రజలకు కామ్రేడ్ కొలుపుల మల్లేశం చేసిన సేవలు మరువలేమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని హనుమాన్ వాడలో భూ ఉద్యమ నిర్మాత, పేద ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ కొలుపుల మల్లేశం 36వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సీపీఎం నాయకులు ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు. ముందుగా సిపిఎం హనుమాన్ వాడ శాఖ కార్యదర్శి బర్ల వెంకటేశం పార్టీ ఎర్రజెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మల్లేశం స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ దోపిడీ, కుల వివక్షపై ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివి" అని కొనియాడారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ



పట్టణంలోని "గార్లపాటి జగ్గయ్య నగర్‌లో అత్యంత నిరుపేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు మల్లేశం భూ పోరాటం చేసిన యోధుడు అన్నారు. దాని ఫలితంగానే నేడు వందలాది కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నాయి. భువనగిరిలో సీపీఎం ఏర్పాటులో ఆయన పాత్ర కీలకం" అని గుర్తు చేశారు. సామాజిక సమానత్వం కోసం, సమాజంలో కుల వివక్ష, అసమానతలు పోవడానికి మల్లేశం నిరంతరం కృషి చేశారన్నారు. అణగారిన వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకురావడంలో ఆయన చొరవ మరువలేని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, సీపీఎం నాయకులు కొలుపుల విజయకుమార్, కొలుపుల వివేకానంద, వనం రాజు, వడ్డే కృష్ణ, పడిగం కిషన్, నరాల నరసింహ, ఆరే విజయకుమార్, బాండ్ అజయ్ సింగ్, కొత్త లలిత, కొలుపుల సోహన్, దయాకర్ పాల్గొని మల్లేశంకు నివాళులర్పించారు.

# పెట్రోల్, డీజిల్, ధరల పెంపు తో ప్రజలపై పెను భారం మోపుతున్న మోడీ సర్కార్



**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జాంగిర్ డిమాండ్**

చౌటుప్పల్ జూన్ 8 వార్తా వేదిక సూర్య

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో దేశ ప్రజల పెనుబారం మోపుతున్న మోడీ సర్కార్ అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ అన్నారు సోమవారం చౌటుప్పల మండల జనరల్ బాడీ సమావేశం అధ్యక్షత వహించిన మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి మండల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా జాంగిర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచి ప్రజల ను మరోసారి మోసం చేసిందని అన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల పెరుగుదల వల్ల అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని అన్నారు. నిత్యవసర ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అని విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం అని పదే పదే ప్రకటించినది అని గుర్తు చేశారు. ఫలితాలు వచ్చిన నెల రోజులలో ఇప్పటికీ మూడు దఫాలుగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం ఎన్నికల కోసం మోడీ అబద్ధాలు చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని, ఇది విశ్వాస ఘాతకం, అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు రాగిరికిష్టయ్య గడ్డం వెంకటేశం మండల నాయకులు బోయ యాదయ్య పొట్ట శ్రీనివాసు బోధస్ వెంకటేశం కొండే శ్రీశైలం కొంతం సుశీల చెరుకు లక్ష్మమ్మ చీరిక అలివేలు పగిళ్ల శశిరేఖ యాట బాలరాజు శాఖ కార్యదర్శిలు రత్నం శ్రీకాంత్ కొంతం శ్రీనివాస్ రెడ్డి, నేరేడు మహేష్ జక్కిడి రమణారెడ్డి మానే సాలయ్య పల్లె సత్యం బోదాస్ స్వాతి ఉప సర్పంచ్ వార్డు మెంబర్ పాలమాకుల పుష్ప నక్క జయసుధ జంగం వెంకటమ్మ సంజీవ రమేష్ పార్టీ నాయకులు యాట ముత్యాలు రమేష్ జంగం అంజయ్య ఫకీర్ పెంటారెడ్డి చెరుకు అంజయ్య ఎస్.కె మదర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.




# పాలమాకులలో ఘనంగా ముగిసిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'

**- గ్రామ సభ -- ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, జూన్ 08 ( వార్త వేదిక సూర్య ) :



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ముగింపు గ్రామ సభ సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామ సభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే నేరుగా అడిగి తెలుసుకుని పలు వినతిపత్రాలను స్వీకరించారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్, డ్రైనేజీ తదితర సమస్యలపై స్థానికులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పాలమాకుల గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధర్నాను జయప్రదం చేయండి



**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**

చౌటుప్పల్ జూన్ 8 వార్తా వేదిక సూర్య

బిజెపి పాలనలో సామాన్యుడు బతుకు భారంగా మారిందని, వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. అధిక ధరలలో పెరుగుదలను నిరసిస్తూ ఈనెల 10 న కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమం కరపత్రాలను సోమవారం చౌటుప్పల్ సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చేదిన్ వస్తాయని చెప్పి సామాన్య మధ్యతరగతి కుటుంబాల జేబులకు చిల్లులు పెడుతున్నారని, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు పన్ను రైతులు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం, సామాన్యులపై మాత్రం పన్నుల భారం వేస్తూ ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని, సామాన్య మధ్యతరగతి కుటుంబాల ఆదాయాల్లో పురోగతి లేదు కానీ ఖర్చులు మాత్రం విపరీతంగా రెట్టింపవుతున్నాయని, దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినటువంటి వ్యవహరిస్తుందని, ఎన్నికల సమయంలో ఎలాంటి ధరలు పెంచకుండా, ఎన్నికలు ముగియగానే నెలలో మూడుసార్లు పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు పెంచడం దేశ ప్రజల్ని మోసం చేయడమె అని అన్నారు. ధరల పెరుగుదల పరిస్థితులను ఆసరా చేసుకుని బ్లాక్ మార్కెట్ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నటువంటి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఅ పట్టణ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,టంగుటూరు రాములు, దాసరి అంజయ్య,బద్దుల సుధాకర్,దాసరి యాదయ్య,ఉబ్బు సుదర్శన్, కృష్ణ, శంకర్ బాబు, మనోహర్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# నేక్నాంపూర్ చెరువుల అభివృద్ధికి కృషి

**- చిన్న చెరువు అభివృద్ధి, ప్రభుత్వ భూమి రక్షణకు హైడ్రా కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి**

రాజేంద్రనగర్, జూన్ 08 ( వార్త వేదిక సూర్య ) :



నేక్నాంపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించినందుకు గాను మణికొండ 127, 128 డివిజన్ కాంగ్రెస్ నాయకులు సోమవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్‌ను కలిసి డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నేక్నాంపూర్ చిన్న చెరువు వద్ద సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన డ్రైనేజ్ డైవర్షన్ పనుల గురించి కమిషనర్‌కు వివరించారు. పెద్ద చెరువుతో పాటు చిన్న చెరువును కూడా సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. అలాగే 127వ డివిజన్ పరిధిలోని మణికొండ ఎల్లమ్మ చెరువు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి రక్షించి, వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి తగిన సంరక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు చెరువుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్, కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మైనారిటీ నాయకుడు షేక్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

VVS_PAGE04_Mana Telengana-685-Main.qxd 09-06-2026 03:31 Page 1



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
జూన్ 9, 2026
సంపుటి : 2 సంచిక : 20
Follow:

# రాజేంద్రనగర్‌లో చిమ్మచీకట్లు..




## స్ట్రీట్ లైట్లు, హైమాస్ట్‌ల ఏర్పాటుకు కామన్ ప్లాట్‌ఫామ్ వినతి

**రాజేంద్రనగర్, జూన్ 08 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాల కొరత, వెలగని స్ట్రీట్ లైట్లు, ప్రధాన కూడళ్ల వద్ద హైమాస్ట్ లైట్ల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కామన్ ప్లాట్‌ఫామ్ ప్రతినిధి క్రాంతి వర్మ జీహెచ్ఎంసీ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. జోనల్ కమిషనర్, రాజేంద్రనగర్ జోన్‌తో పాటు రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లకు అందజేసిన వినతిలో డైరీ ఫారం--రాజేంద్రనగర్ మార్గం, హనుమాన్ నగర్--ఓఆర్ఆర్ రహదారి, బుద్వేల్--కిస్మత్‌పూర్ రహదారి, ఎక్స్‌టెన్షన్ నుంచి ప్రేమావతిపేట్, భవానీ కాలనీ, శివరాంపల్లి 294వ పిల్లర్ వరకు, డైరీ ఫారం--ఉప్పరపల్లి మార్గం, అత్తాపూర్, హైదర్‌గూడ, నలంద కాలనీ, జనప్రియ ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్ల సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు లేకపోవడం, మరికొన్ని చోట్ల నెలల




తరబడి వెలగకపోవడంతో రాత్రి వేళల్లో చిమ్మచీకటి నెలకొని పాదచారులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చీకటి కారణంగా ప్రమాదాలు, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రహదారులపై గుంతలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్ వంటి ప్రమాదకర పరిస్థితులు స్పష్టంగా కనిపించక ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశముందని వినతిలో పేర్కొన్నారు. అలాగే మానస హిల్స్ చౌరస్తా, రాజేంద్రనగర్ చౌరస్తా, ఎక్స్‌టెన్షన్ చౌరస్తా, బుద్వేల్ వాటర్ బోర్డ్--కిస్మత్‌పూర్ కూడలి వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజా అవగాహన బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రతి సమస్యపై జీహెచ్ఎంసీ యాప్‌లో ఫిర్యాదులు నమోదు చేసే పరిస్థితి లేకపోవడంతో అధికారులు స్వయంగా ప్రతిరోజూ స్ట్రీట్ లైట్ల పనితీరును పర్యవేక్షించి, వెలగని దీపాలను వెంటనే మరమ్మతు చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణం, నేరాల నివారణ దృష్ట్యా వీధి దీపాలు లేని ప్రాంతాల్లో కొత్త లైట్లు ఏర్పాటు చేయడం, వెలగని లైట్లను అత్యవసరంగా మరమ్మతు చేయడం, ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని కామన్ ప్లాట్‌ఫామ్ ప్రతినిధి క్రాంతి వర్మ జీహెచ్ఎంసీ అధికారులను కోరారు.



## మృగశిర కార్తె ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు నింపాలి

### - అక్కెం రాఘవేందర్ యాదవ్

**రాజేంద్రనగర్, జూన్ 08 ( వార్త వేదిక సూర్య ) :**
మృగశిర కార్తె సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మృగశిర కార్తె తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాల్లో ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన పర్వదినమని పేర్కొన్నారు. ప్రకృతి అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరిన ఆయన, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని అన్నారు. మృగశిర కార్తె ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, విజయాలు, శుభఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కలెక్టర్ ప్రియాంక అలా తో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల భేటీ

**సికింద్రాబాద్, జూన్ 08(వార్త వేదిక సూర్య)**
ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ను మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు, ఈ వినతి పత్రంలో సికింద్రాబాద్ సివిల్ సప్లైస్ కార్యాలయం ప్రస్తుతం శిధిల అవస్తలో ఉందని ఆ భవనం ప్రజలకు, ఉద్యోగులకు సురక్షితం కాని పరిస్థితిలో ఉండటంతో ఖాళీ చేయాలని నోటీసులు కూడా ఇప్పటికే జారీ అయ్యాయి. అయినప్పటికీ ఇప్పటి వరకు ప్రత్యామ్నాయ కార్యాలయాన్ని కేటాయించలేదు అని తెలిపారు దీంతో వేలాది మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది కాబట్టి వెంటనే తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, శాశ్వత భవన నిర్మాణానికి



నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, అలాగే సీతాఫల్‌మండి డివిజన్‌లో ఎన్నో సంవత్సరాలుగా 2దీఎఖ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేద కుటుంబాలు ఉన్నాయి అని వారికి న్యాయం జరిగేలా వెంటనే ఇళ్ల కేటాయింపులు చేపట్టాలని కలెక్టర్ గారిని మాజీ కార్పొరేటర్ కోరారు. డివిజన్‌లో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమణల గురి చేస్తున్నారని వారి నుంచి రక్షించి, వాటి పరిరక్షణకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధాప్య ఫించన్ దారులకు కంటి స్కాన్ నిర్వహిస్తున్నారు కానీ కొంతమంది వృద్ధులకు కంటి స్కాన్ అవ్వడం లేదు ఇలాంటి వారికి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ గారిని అడిగారు దీనికి సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి శుభకార్యాల ఆహ్వాన పత్రికలు

### సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్


**కుత్బుల్లాపూర్, జూన్ 08 (వార్త వేదిక సూర్య) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ప్రజలు పలు మౌలిక సమస్యలపై, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి సరఫరా, సమస్యలపై కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని ఆయన కార్యాలయంలో వారిని కలిసి వినతి పత్రాలను అందించారు. మహాదేవపురం డివిజన్ కి చెందిన ప్రసాద్ దుగ్యాల మాజీ ఎమ్మెల్యే పై ఉన్న అభిమానం తో ప్రత్యేకంగా చేయించిన ఫోటోను బహూకరించారు. ఐకాంగ్రెస్ అనుబంధ సంఘం ఐ ఎన్ టి యు సి లో వివిధ పదవులు పొందిన వారు మాజీ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ ఓల్డ్ విలేజ్ లో త్రాగునీరు లో ప్రెషర్ తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### వాటర్ వర్క్స్ అధికారులకు సూచించిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, జూన్ 08 (వార్త వేదిక సూర్య) :**
కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ ఓల్డ్ విలేజ్ 1వ బ్లాక్ లో (12-1-62 గల్లీ) గత కొన్ని రోజులుగా మంచి నీరు ప్రెషర్ రావడం లేదని స్థానికులు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన తూము శ్రావణ్ కుమార్ ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. చాలా రోజులుగా మంచి నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. వెంటనే వాటర్ వర్క్స్ అధికారులను పిలిపించి ప్రెషర్ రాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రెషర్ సక్రమంగా రావడం కోసం గాంధీ విగ్రహం నుండి వచ్చే లైన్ కు జంక్షన్ ఏర్పాటు చేసినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి స్థానికులకు మంచి నీటి సమస్య నుండి ఉపశమనం కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శశాంక్, వినయ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య రక్ష...



## మెరుగైన వైద్య చికిత్సకై ఎల్వోసీ పత్రాల అందజేత

**కుత్బుల్లాపూర్, జూన్ 08 (వార్త వేదిక సూర్య) :**
పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ ద్వారా కుత్బుల్లాపూర్ డివిజన్ చెరుకుపల్లి కాలనీకి చెందిన వి.వి.రమణా రెడ్డి తండ్రి వి.రామకృష్ణ రెడ్డికి రూ. 2,20,000/- (రెండు లక్షల ఇరవై వేల రూపాయలు) మంజూరు చేయించగా సోమవారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ డివిజన్ కు చెందిన నాయకులు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాలను లబ్ధిదార కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రజా సేవకై పనిచేసే నాయకులు మన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అని అన్నారు. కావున అర్హులైన ప్రతీ పేదవారు మెరుగైన వైద్యం కోసం ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, ఎండి.నజీరుద్దీన్, ఆంజనేయులు, కొత్త నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకుల పెంపుతో సామాన్య ప్రజల నడ్డి విరుగుతుంది

### జూన్ 10న జరిగే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పిలుపు

**కుత్బుల్లాపూర్, జూన్ 08 (వార్త వేదిక సూర్య) :**
పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి తరపున జూన్ 10 నాడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నాను నిర్వహిస్తున్నామని కావున అట్టి ధర్నాలో కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద గోడ పత్రికను సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే ఏసురత్నములు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినంక పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెరిగిపోయని, నిత్యవసర వస్తువుల ధరలు రెండు రెట్లు ఎక్కువ పెరగడం వల్ల ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, ధరలు పెరుగుతున్నాయి కానీ వారి ఆర్థిక పరిస్థితులు మాత్రం మెరుగవట్లేదని అన్నారు. అదే మోడీ మిత్రులైన ఆదాని, అంబానీలఆర్థిక పరిస్థితులు వేల కోట్లు పెరిగాయని, నిత్యం మోడీ ఇతర దేశాలకు వెళ్లి తన సహజ మిత్రుడు అయినటువంటి ఆదాని కీ అనేక కాంట్రాక్టులు ఇప్పించి లక్షల కోట్లాది రూపాయలను సంపాదించి పెడుతున్నాడని, మోడీకి ఓటు వేసినటువంటి పేద ప్రజల సంపాదన పెరుగుదలకు మాత్రం కృషి చేయట్లేదని అన్నారు. దేశంలో రోజురోజుకు పేదరికం పెరిగిపోతుందని, ఇప్పటికైనా వస్తువుల ధరలు తగ్గించి పేద ప్రజల ఆర్థిక స్థితిలను పెంచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉన్నదని, దానికోసం ప్రజలంతా ఐక్యమై పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కావున భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు దేవనందం, జానకిరామ్, ఇమామ్, కృష్ణ, నాగేశ్, చారి, యువజన నాయకుడు కీర్తి పాల్గొన్నారు.

## నేక్నాంపూర్ గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

### - గ్రామస్తుల విజ్ఞప్తితో స్థల పరిశీలన -- రేపటి నుంచి పనులు ప్రారంభం

**రాజేంద్రనగర్, జూన్ 08 ( వార్త వేదిక సూర్య ) :**
నేక్నాంపూర్ గ్రామంలో చాలా కాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యపై గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు స్థానిక నాయకుడు జితేందర్ సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే సంబంధిత అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో మాట్లాడగా, ఆయన వెంటనే వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను సంఘటనా స్థలానికి పంపించి పరిస్థితిని పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అవసరమైన పనులను రేపటి నుంచే ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. దీంతో ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామ ప్రజలు జితేందర్ మెరుగు మరియు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేక్నాంపూర్ గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

### - గ్రామస్తుల విజ్ఞప్తితో స్థల పరిశీలన -- రేపటి నుంచి పనులు ప్రారంభం

**రాజేంద్రనగర్, జూన్ 08 ( వార్త వేదిక సూర్య ) :**
నేక్నాంపూర్ గ్రామంలో చాలా కాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యపై గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు స్థానిక నాయకుడు జితేందర్ సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే సంబంధిత అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో మాట్లాడగా, ఆయన వెంటనే వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను సంఘటనా స్థలానికి పంపించి పరిస్థితిని పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అవసరమైన పనులను రేపటి నుంచే ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. దీంతో ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామ ప్రజలు జితేందర్ మెరుగు మరియు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



6 యాదాద్రి భువనగిరి GENERAL NEWS
https://epaper.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం జూన్ 9, 2026
సంపుటి : 2 సంచిక : 20
Follow:

# మల్లెపల్లిలో వివోఏల ఆందోళన




## ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన యూనియన్ నాయకులు



దేవరకొండ జూన్ 8 ( వార్త వేదిక సూర్య):-

రాష్ట్ర ప్రభుత్వం వివోఏల పట్ల చూపుతున్న వివక్షతను నిరసిస్తూ, కొండమల్లెపల్లిలో సిఐటియు (సీఐటీయూ ) ఆధ్వర్యంలో వివోఏలు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అతి తక్కువ వేతనాలతో శ్రమదోపిడికి గురవుతున్నామని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు.సమావేశంలో కీలక అంశాలు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హామీ ఏమైంది ఏప్రిల్ 13న రాష్ట్ర మంత్రి సీతక్క ని కలిసినప్పుడు, "జూన్ 2వ తేదీన మీకు మంచి వార్త వస్తుంది, ఎవరూ సమ్మెకు వెళ్లవద్దు" అని ఆమె హామీ ఇచ్చారని, ఆ మాటపై నమ్మకంతోనే వివోఏలు ఆందోళన విరమించామని నాయకులు గుర్తు చేశారు. నిరాశలో వివోఏలు జూన్ 2న ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రకటన రాకపోవడంతో, వివోఏలంతా తీవ్ర అసహనంతో ఉన్నారు. ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. ఈ సమస్యలపై పోరాడేందుకు కొండమల్లేపల్లి మండల స్థాయిలో వివోఏల మండల కమిటీని ఏర్పాటు చేశారు. వివోఏ ల జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకన బోయిన వెంకన్న యాదవ్, ఈ సమావేశానికి హాజరై వివోఏలకు దిశానిర్దేశం చేశారు.భవిష్యత్తు కార్యాచరణ

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వివోఏల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఇందులో భాగంగా

1. రాష్ట్రవ్యాప్తంగా వివోఏలందరినీ ఐక్యం చేసి నిరసనలు తెలపడం.
2. రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించడం.
3. అవసరమైతే రిలే నిరాహార దీక్షలకు దిగడం వంటి

కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న వివోఏల పట్ల ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరించడం సరైనది కాదని సమావేశంలో పాల్గొన్న సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి వివో ఎలా అధ్యక్షులు రమావత్ రాజు నాయక్, కార్యదర్శి శారద, కోశాధికారి సంధ్య, వివో ఏలు అందరూ కూడా పాల్గొనడం జరిగింది



## కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిసర్లపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

దేవరకొండ జూన్ 7 (వార్తా వేదిక సూర్య ):-

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా చిన్న అడిసర్లపల్లి లో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పాఠశాలలో చేర్పించి మీ యొక్క డబ్బులను ఆదా చేసుకొని నాణ్యమైన విద్యను పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాసులు, బత్తుల యాదయ్య, గోరేటి నాగార్జున,గీతాంజలి,ఆర్ శ్రీను నాయక్, రవికుమార్,సంతోష, తులసి గ్రామ కార్యదర్శి గుండాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# "నక్ష సర్వే" పురోగతి పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

నల్లగొండ బ్యూరో, జూన్ 8 (వార్తా వేదిక సూర్య )

పైలెట్ పద్ధతిలో ఎంపిక చేసిన మున్సిపల్ పట్టణ ప్రాంతాలలోని స్థలాలు, భూములు, మౌలిక సదుపాయాల ఖచ్చిత సమాచారనికై ఉద్దేశించి మిర్యాలగూడ మున్సిపాలిటీలో చేపట్టిన "నక్ష సర్వే" కార్యక్రమాన్ని జూలై చివరి నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నక్ష సర్వే కు పైలెట్ పథకం కింద ఎంపికైన మున్సిపాలిటీలలో సర్వే పురోగతి పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం కింద నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎంపిక కాగా, ఇందులో భాగంగా ఇండ్లు, ఖాళీ స్థలాలు, భవనాలకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వే సందర్భంగా 32 వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని ,356 బ్లాకులు, 43 వ్యవసాయ బ్లాకులు ,313 భవనాల బ్లాకులు ఏర్పాటు



చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 25 వేల ఆస్తులను గుర్తించగా, ఇప్పటివరకు 9375 ఆస్తులకు సంబంధించిన సర్వేను పూర్తి చేసి 37% పూర్తి చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సర్వేలో భాగంగా 6 వార్డుల సర్వే పూర్తి చేయడం జరిగిందని, మరో 6 వార్డుల సర్వే పురోగతిలో ఉందని చెప్పారు. సర్వేకై 5 బృందాలు ఏర్పాటు చేశామని అలాగే 5 లైసెన్స్ సర్వేయర్ల బృందాలను నియమించామని, ఇండ్లు, బహిరంగ స్థలాలు, వ్యవసాయ భూములకు సంబంధించిన మ్యాపింగ్ ఇందులో నిర్వహించేందుకు మొత్తం 14 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జూలై చివరి నాటికి "నక్ష సర్వేను" మిర్యాలగూడ మున్సిపాలిటీలో పూర్తి చేస్తామని ఆయన వివరించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నక్ష సర్వేను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..

నల్గొండ టౌన్ జూన్ 8 వార్త వేదిక సూర్య



నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను ఓర్పుగా విన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 43 మంది బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.

ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.

భూమి వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు, దాడులు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీస్ శాఖను ఆశ్రయించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.



## టి యు డబ్ల్యూ జె వీడియో జర్నలిస్టు ల సంఘం జిల్లా అధ్యక్షులు సలీంకు సన్మానం ఎండి సయ్యద్, శంకర్ లకు సన్మానం

నల్లగొండ బ్యూరో, జూన్ 8 (వార్తా వేదిక సూర్య )

ఈనెల మూడో తేదీన నకిరేకల్లో నిర్వహించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సమావేశంలో వీడియో జర్నలిస్టు ల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎస్కే సలీం, ఉపాధ్యక్షులుగా శంకర్, నల్గొండ నియోజకవర్గ సహాయ కార్యదర్శిగా ఎండి సయ్యద్ ఎన్నికైనందున జర్నలిస్టు ఎండి కలీం ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి , ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు కాలంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చింతపల్లి నవీన్ కుమార్, చుక్క సైదులు ,డిఎస్ యాదవ్,ముచ్చర్ల విజయకుమార్, మేడి వినోద్ కుమార్, నల్గొండ మాజీ వైస్ ఎంపీపీ పరమేష్ పాల్గొన్నారు.

## పల్లెర్ల లో 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

ఆత్మకూరు (ఎం), జూన్ 08 (వార్త వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగం గా 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్ ముఖ్య అతిథులుగా మండల అధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పథకాలను అమలుపరిచే విధానాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ ప్రజా ప్రతినిధులు స్కూల్స్ హెడ్మాస్టర్స్ ఐసీడిఎస్ సూపర్వైజర్ హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు విబీకేలు ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# " డివిజన్ స్థాయి ప్రజావాణి సమస్యలు పరిష్కరించే వేదిక కావాలి '




**డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి డివిజన్ స్థాయి అధికారులందరు తప్పనిసరిగా హాజరుకావాలి**

**సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి**

**ప్రజావాణిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు-జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ హెచ్చరిక**

నల్లగొండ బ్యూరో, జూన్ 8 (వార్తా వేదిక సూర్య )

ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ వినూత్నంగా ఆలోచించారు. సాధారణంగా ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలు విని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు. అయితే క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యల సత్వర పరిష్కారం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఏప్రిల్ 30 న, జి ఓ 3 ద్వారా డివిజన్ స్థాయిలో కూడా జిల్లా స్థాయిలో మాదిరిగానే తప్పనిసరిగా ప్రజావాణిని నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు నల్గొండ జిల్లాలోని నల్గొండ,దేవరకొండ,మిర్యాలగూడ,చండూరు డివిజన్లలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. అయితే చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి కూడా పిర్యాదుదారులు చందం పేట,నెరేడుగొమ్ము లాంటి సుదూర ప్రాంతాలనుండి వ్యయ ప్రయాసాలకోర్చి నల్గొండకు రావడం గమనించిన జిల్లా కలెక్టర్ తానే డివిజన్ స్థాయికి వెళ్లి ప్రజల సమస్యలు విని పరిష్కరించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే సోమవారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరై ప్రజలవద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ స్థాయికి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు,పరిష్కరించి ఫిర్యాదులు,పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు,అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణికి హాజరైన డివిజన్ స్థాయి అధికారుల అటెండెన్స్ పరిశీలించారు.ప్రజావాణికి హాజరు కాని సహాయ ఎక్సయిజ్ అధికారి,మత్స్య శాఖ,అటవీ శాఖ,అల్పసంఖ్యాఖ ,పౌర సరఫరాల అధికారి,మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్,వ్యవసాయ సహాయ సంచాలకులకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం తప్పనిసరిగా డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలని, ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్న చిన్న సమస్యలకు కూడా ప్రజలు సుదూర ప్రాంతాలనుండి నల్గొండ జిల్లా కేంద్రానికి వస్తున్నారని, అలాకాకుండా , ఏ సమస్య అయినా మండల, డివిజన్ స్థాయిలోనే పరిష్కారం కావాలని, ఆ విధంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు . తమ స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు ప్రభుత్వ స్థాయిలో ఉంటే ఫిర్యాదుదాలకు తెలియజేయాలని, అలాగే సమస్య పరిష్కారమైతే ఆ విషయాన్ని కూడా ఫిర్యాదుదారుకు తెలియజేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారం కావాలని, ఒకసారి వచ్చిన ఫిర్యాదు దారు మళ్ళీ రాకూడదని," ప్రజావాణి డివిజన్ స్థాయిలో సమస్యలను పరిష్కరించే వేదికలు కావాలని" అన్నారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని, అందువల్ల ప్రతి సోమవారం ఉదయం10.15 గంటలకే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని, ఏ వారం ఫిర్యాదులు అదే వారం పరిష్కరించాలని ఆదేశించారు. దేవరకొండ, కొండమల్లేపల్లి పట్టణాలలోని అన్ని చెరువుల ఎఫ్ టి ఎల్ నిర్ధారించాలని, ఇరిగేషన్ రెవెన్యూ అధికారులను, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారిని, సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలం విషయం పరిష్కరించాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు.

సోమవారం దేవరకొండ ఆర్ డి ఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి భూముల సమస్యలు,పిల్లలు తల్లిదండ్రులను పోషించని కేసులు, వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ,ఉపాధి, తదితర అంశాలకు సంబంధించిన సమస్యలు వచ్చాయి. దేవరకొండ ఆర్ డి ఓ పి .పద్మప్రియ, డిఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్, డివిజన్ స్థాయి అధికారులు, ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

## జన విజ్ఞాన వేదిక పనితీరు పై కలెక్టర్ ప్రశంసలు

నల్లగొండ బ్యూరో, జూన్ 8 (వార్తా వేదిక సూర్య )

ఎండ తీవ్రతలో ఉపాధి కూలీలు తీసుకోవలసిన జాగ్రత్తలపై గత 40 రోజులుగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల తో జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ప్రశంసించారు. సోమవారం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రతినిధులు కలెక్టర్ ఛాంబర్ లో ఆయనను కలిసిన సందర్భంగా కలెక్టర్ పై విధంగా స్పందించారు. సమాజ ఉపయోగ కార్యక్రమాలను స్వచ్ఛందంగా జన విజ్ఞాన వేదిక చేపట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బాలికా శిశు సంక్షేమ శాఖ సహకారంతో డిజైన్ చేసిన పోస్టర్లను విడుదల చేశారు. విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రతినిధులు ప్రొఫెసర్ బి.యన్.రెడ్డి, ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి ఎన్ వెంకటరమణారెడ్డి జన విజ్ఞాన వేదిక చేస్తున్న శాస్త్ర సాంకేతికత వైఖరులపై అవగాహన కార్యక్రమాల వివరాలను కలెక్టర్కు వివరించారు మూఢనమ్మకాల అంశంపై పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించడంతోపాటు మూఢనమ్మకాల ఘటనలపై ఆయా గ్రామాల్లో ప్రజల్లో నెలకొన్న మూఢవిశ్వాసాల కు వ్యతిరేకంగా అవగాహన సదస్సులు నిర్వహించడం, ఉన్నత పాఠశాల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సైన్స్ సంబరాలు నిర్వహించడం ప్రతి ఏటా జనవిజ్ఞాన వేదిక చేపడుతున్నట్లు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు బి.యన్.రెడ్డి , కోయ వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఎన్ వెంకట రమణారెడ్డి తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోలా శ్రీనివాస్, మహిళా సమత విభాగం రాష్ట్ర కన్వీనర్ దగ్గుపాటి విమల జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సతీష్ కుమార్, పాల్గొన్నారు.

# జీవిత బీమా పథకం ఐదు లక్షలతో పేదోడికి కాంగ్రెస్ ఇచ్చే గొప్ప వరం

- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యక్రమం నిర్వహణలో

బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్







భువనగిరి/వార్త వేదిక సూర్య :- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ముగింపు వార్డ్ సభకు స్థానిక సంస్థ బర్రె పూజిత - జహంగీర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో పట్టణ ప్రజలకు పలు అభివృద్ధి, పారిశుద్ధ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో పట్టణాభివృద్ధి, ప్రజా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కీలక అంశాలను ప్రజలకు వివరించారు. ప్రత్యేకంగా సాలిడ్ వెస్ట్ మేనేజిమెంట్ రూల్స్--2026, జల్ సంచయ్ -- జల్ భగీరత పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాలువల శుభ్రత మరియు పూడిక తొలగింపు పనులు, వర్షాకాల సంసిద్ధత చర్యలు, తాగునీటి సరఫరా మరియు నిర్వహణ, నీరు నిలిచే ప్రాంతాల నివారణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు, రోడ్ల నిర్వహణ, వీధి దీపాల సంరక్షణ, మొక్కల పెంపకం మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా ప్రజా సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిం చి వార్డు సభల్లో విస్తృతంగా చర్చించి, ప్రతి వార్డు లో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పట్టణ ప్రజలు ఈ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకుని తమ వార్డుల అభివృద్ధికి సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. వార్డు నివేదిక సభలో చదివి భవిష్యత్తులో వార్డు ప్రజలకు చేసే అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముందుకు పోతామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తడక రమేష్‌కు జాతీయ ఉత్తమ చైర్మన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

- జాతీయ స్థాయిలో పోచంపల్లి బ్యాంక్ కు మూడు పురస్కారాలు




మహేశ్వరం, జూన్ 08, వార్త వేదిక సూర్య : జాతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనం -2026 కార్యక్రమం జూన్ 5, 2026 నుండి జూన్ 7 2026 వరకు లక్నో పట్టణంలో అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భారత్ రత్న సహకారిత సమ్మాన్-2026 నకు సంబంధించిన ప్రతిష్టాత్మకమైన అవార్డుల ప్రధానోత్సవంలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నకు మూడు అరుదైన పురస్కారాలు వరించాయి. ఉత్తమ అర్బన్ కో -ఆపరేటివ్ బ్యాంకు, ఉత్తమ చైర్మన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు తడక రమేష్, ఉత్తమ ఎన్ పి ఏ మేనేజ్ మెంట్ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ అవార్డులను లక్నో ఎమ్మెల్యే పుకాన్ చేతుల మీదుగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్, సి.ఇ.ఓ సీత శ్రీనివాస్ లు అవార్డ్స్ ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలె హరిశంకర్, సూరిపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కొవ్వు, కర్నాటి భార్గవి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహ పాల్గొన్నారు. బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ ప్రతి సంవత్సరం అవార్డులను గెలుపొందటం పట్ల ఖాతాదారులు, వాటాదారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ



మోత్కూరు, జూన్ 08 ( వార్త వేదిక సూర్య) ; ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తుందని మండల విద్యాశాఖాధికారి తంగళ్ళపల్లి సత్యనారా యణ అన్నారు. శనివారం స్థానిక ఎం ఆర్ సి లో ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమావేశాన్ని నిర్వహించారు. 2026బి2027 విద్యా సంవత్సరానకు సంబంధించి పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలు, బడిబాటలో భాగంగా విద్యార్థుల నమోదులో కనీసం 10% అభివృద్ధి సాధించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఎంపీపీ ఎస్ మోత్కూరు, ఎంపీపీ ఎస్ దాచారం లో ప్రారంభించబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ఆర్ పి లు పి సుధాకర్, వీరవెల్లి ప్రవీణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వి శ్రీదేవి, వెంకట హరి, శ్యామ్ కుమార్, అరుణాదేవి, ఎం. ఆర్.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్‌గా శ్రీనాథ్ బాధ్యతలు స్వీకరణ



మోత్కూరు, జూన్ 08 ( వార్త వేదిక సూర్య ): మోత్కూరు ఏరియా వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ నారబాత్ శ్రీనాథ్ సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన డాక్టర్ ఎం మోతిలాల్ మహేశ్వరం ఏవిఎం కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీనాథ్ మాట్లాడుతూ మండల పరిధిలోని పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన ముందున్న లక్ష్యమన్నారు.. ప్రస్తుతం తొలకరి వర్షానికి ముందు గొర్రెలు, మేకలకు వచ్చే చిటుక రోగం నివారణకు టీకాలు అందుబాటులో ఉన్నాయని, రైతులందరూ ఈ టీకాలను వేయించుకొని తమ జీవాలను కాపాడుకోవాలని సూచించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ శ్రేణులు

- జూన్ 8 వచ్చినా రైతుల కష్టాలు తీరలేదు..

- ప్రభుత్వం సమాధానం చెప్పాలి

బిఆర్ఎస్ డిమాండ్!



మోటకొండూరు, జూన్ 08 (వార్త వేధిక సూర్య): మోటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నాడు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో వడ్ల అమ్మకాల తీరును పరిశీలించి, అక్కడ ఎదురవుతున్న ఇబ్బందులపై రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వడ్ల కుప్పల వద్ద రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గత కొద్దిరోజుల క్రితం స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఇదే కొనుగోలు కేంద్రాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జూన్ 2వ తేదీ వరకే వడ్ల కొనుగోళ్లు పూర్తిగా ముగిసిపోవాలని, ఆలస్యమైతే అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ, నేడు జూన్ 8వ తేదీ దాటినా కొనుగోలు కేంద్రానికి వడ్లు వస్తూనే ఉన్నాయని, రైతులు ఇంకా కల్లాల్లోనే అష్టకష్టాలు పడుతున్నారని మండిపడ్డారు. దీనిపై ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం ఎంత బాధ్యతగా ఉన్నదో ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.అదేవిధంగా కొనుగోలు కేంద్రంలో బస్తా కొన్ని కిలోల చొప్పున కటింగ్ (తరుగు) పేరిట కటింగ్ చేసి తూకం వేస్తున్నాంని, మాయిశ్చర్ (తేమ శాతం) వచ్చిన తరువాత కూడా తాలు పట్టిన తర్వాతనే తూకం వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి ఇలా క్వింటా చొప్పున అన్యాయంగా తరుగు తీస్తూ కట్ చేస్తున్న ధాన్యం ఎక్కడికి పోతుందో అధికారులు సమాధానం చెప్పాలని, తక్షణమే ఈ దోపిడీని ఆపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ సెక్రటరీ జనరల్ సిరబోయిన నర్సింగ్ యాదవ్,మోటకొండూరు ఉపసర్పంచ్ బోట్ల నరసింహ, ముఖ్య నాయకులు జీవికపల్లి వెంకటేష్, బోట్ల మహేష్, బోట్ల పాండు, గంధమల్ల మధు, ముల్గ వెంకటేష్, కొల్లూరి మైసయ్య, దబ్బెల్లి బాలకృష్ణ, కొండమడుగు వీరనరసయ్య, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవా సమితి సభ్యుడికి ఆర్థిక సాయం



మోటకొండూర్, జూన్ 8 (వార్త వేధిక సూర్య): ప్రమాదవశాత్తు గాయపడిన అయ్యప్ప సేవా సమితి సభ్యుడికి తోటి సభ్యులు మానవత్వంతో అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవా సమితి సభ్యుడు దేవరకొండ సత్యనారాయణ తన వృత్తిపరమైన పనిలో భాగంగా ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన కుడి చేతికి తీవ్ర గాయమైంది. విషయం తెలుసుకున్న సమితి సభ్యులు స్పందించి, బాధితుడికి తోచిన సహకారాన్ని సేకరించారు. సోమవారం సత్యనారాయణ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన రూ. 23,500 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు వంగాల చంద్రమౌళి గౌడ్, సభ్యులు అనంతుల శోభన్ రెడ్డి, బచ్చ శ్రీశైలం, మానేగల్ల విక్రమ్, మల్గ వెంకటేష్, చందోజు శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసన సభ్యులు కొమ్మిడి నర్సింహారెడ్డిని పరామర్శించిన నరేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి , జూన్ 08 (వార్త వేధిక సూర్య ): భువనగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కొమ్మిడి నర్సింహారెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని వారిని బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గాదె నరేందర్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు . వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు . భగవంతుని ఆశీర్వాదంతో పెద్దలు కొమ్మిడి నర్సింహారెడ్డి తొందరగా కోలుకోవాలని కోరుకున్నారు .

# ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కొరతపై బీజేపీ ఆందోళన



మహేశ్వరం, జూన్ 8, (వార్త వేదిక సూర్య ): మహేశ్వరం మండల కేంద్రంలోని 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో కనీస వైద్య సదుపాయాలు, వైద్య సిబ్బంది కొరత కారణంగా పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మహేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్ ఆరోపించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి ఆసుపత్రి సమస్యలను వివరించారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు, సాంకేతిక సిబ్బంది లేకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన తెలిపారు. డెంటల్ మెషిన్ ఉన్నప్పటికీ సిబ్బంది లేక వినియోగంలో లేదని, స్కానింగ్ సదుపాయాలు, రేడియాలజీ వైద్యులు అందుబాటులో లేక గర్భిణీలు, ఇతర రోగులు ఆర్థిక భారం మోస్తున్నారని పేర్కొన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, పీడియాట్రిక్ ఐసీయూ, గైనకాలజీ ఐసీయూ, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్ సేవలు కూడా పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు.ఆసుపత్రిలో 11 మంది వైద్యులు ఉన్నప్పటికీ కేవలం కొందరు మాత్రమే విధులకు హాజరవుతున్నారని, సమయపాలన పాటించకపోవడం వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అత్యవసర కేసులకు ప్రాథమిక చికిత్స కూడా అందించకుండా ఉస్మానియా, నీలోఫర్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆసుపత్రి కమిటీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆసుపత్రి పరిస్థితులను పరిశీలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని శ్రవణ్ ఆరోపించారు. మహేశ్వరంతో పాటు ఆమనగల్, కడ్తాల్, కందుకూరు మండలాల ప్రజలు ఈ ఆసుపత్రిపై ఆధారపడుతున్నారని గుర్తుచేశారు. జిల్లా అధికారులు వెంటనే ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే బస్టాండ్- నల్లగొండ ప్రధాన రహదారిని విస్తరించండి

- ప్రజా పాలన వార్డు సభలకు నిరసనల సెగ

- కౌన్సిలర్లను నిలదీసిన రోడ్డు బాధితులు



భువనగిరి/వార్త వేధిక సూర్య:- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి పట్టణ అభివృద్ధి పట్ల ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా మొదటి ప్రాధాన్యతగా బస్టాండ్ - నల్లగొండ ప్రధాన రహదారిని వెంటనే విస్తరించాలని హైదరాబాద్ చౌరస్తా టు నల్గొండ చౌరస్తా రోడ్డు బాధితులు డిమాండ్ చేశారు. 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ముగింపు సమావేశాల వార్డు సభలు సోమవారం స్థానిక 22, 23వ వార్డులలో జరగగా వాటికి నలగొండ చౌరస్తా-హైదరాబాద్ చౌరస్తా రోడ్డు బాధితుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఎన్నికలకు ముందు కల్లబొల్లి మాటలు, కపట వాగ్దానాలతో నమ్మించి ఓట్లు దండుకుని, గెలిచినంక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం ఎంత మాత్రం సమంజసం కాదని రోడ్డు బాధిత సంఘం నాయకులు గాయపాక పృథ్వీరాజ్, బెండ కిరణ్ లు విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సైతం ఎవరికి ఎక్కువ నష్టం జరగకుండా, ప్రజల అభీష్టం మేరకు రోడ్డు విస్తరణ చేపడతామని మాటిచ్చారని తెలిపారు. కొంతమంది కౌన్సిలర్లు విస్తరణ కుదింపుకు కృషి చేస్తామని తమ మేనిఫెస్టోలో సైతం ప్రకటించారని తెలిపారు. కొంతమంది పేరుకే పెద్ద నాయకులని పేదల బతుకులు రోడ్డు పాలవుతున్న కనికరం చూపకపోవడం అన్యాయమన్నారు. పాలకులకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే పట్టణ ప్రజల తీవ్రమైన ఇబ్బందులను తీర్చడానికి బస్టాండ్ -నల్లగొండ ప్రధాన రహదారిని వెంటనే విస్తరించాలని డిమాండ్ చేశారు. ఇంతటి ప్రాముఖ్యమైన అత్యవసరమైన నల్లగొండ ప్రధాన రహదారిని వదిలి, ఈ చిన్న లింకు రోడ్డును 60 ఫీట్లకు విస్తరించి పేదల బతుకులు రోడ్డు పాలు చేస్తామనడం ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసమని ప్రశ్నించారు. గత ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి పట్టణంలో రెండు ప్రధాన రోడ్లను విస్తరించినప్పటికీ అఖిలపక్ష నేతలతో, బాధితులతో నేరుగా సంప్రదించి ఎవరికీ ఎలాంటి నష్టం జరగకుండా విస్తరించారని కొనియాడారు. ప్రస్తుత ఎమ్మెల్యే మాత్రం బాధితులతో మాట్లాడకుండా రోడ్డుకు సంబంధం లేని, సొంత పార్టీ వ్యక్తుల సలహాలతో ముందుకెళ్లడం తీవ్ర విచారకరమన్నారు. 22,23,24,25,9 వార్డుల ప్రజలు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతునిచ్చి గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కోరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలకులు కళ్ళు తెరిచి తమను నమ్మిన ప్రజలను మోసం చేయకుండా మొదటి ప్రాధాన్యతగా నల్లగొండ బస్టాండ్ ప్రధాన రహదారి విస్తరణ చేపట్టాలని, లేదు పేదలపైనే మా పోరాటం అనుకుంటే ఈ రోడ్డు విస్తరణ 30 ఫీట్లకు కుదించాలని కోరారు. ఈ మేరకు 22 23వ వార్డు కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు, 26 వార్డ్ కౌన్సిలర్ చీమల రాజుకు, కోఆప్షన్ సభ్యుడు కౌసర్ కు వినతిపత్రం సమర్పించగా వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయపాక పరమేశ్వర్, బుచ్చాల స్వామి, గాయపాక వెంకటేష్, బర్రె ఈశ్వరమ్మ, బొట్టు నవీన్, సుజాత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం జూన్ 9, 2026
సంపుటి : 2, సంచిక : 20
Follow:

# నేడు భువనగిరికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- ₹14.05 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి

(యాదాద్రి భువనగిరి బ్యూరో), జూన్ 8 వార్తావేదిక సూర్య : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులు భట్టి విక్రమార్క మల్లు గారు ఆ హోదాలో తొలిసారిగా మంగళవారం భువనగిరిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణిల ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లా అధికార యంత్రాంగం కూడా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసింది.

**పర్యటనలోని ముఖ్య కార్యక్రమాలు:**

టీజీ ఎస్పీడీసీఎల్ (ంᅳట్రాణజూ) యాదాద్రి భువనగిరి జిల్లా సర్కిల్ పరిధిలో, భువనగిరి పట్టణంలోని ఓంకార్ థియేటర్ పక్కన ₹5.83 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సర్కిల్ కార్యాలయ భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.

భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో ₹2.67 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను కూడా ఈ సర్కిల్ కార్యాలయం నుంచే రిమోట్ ద్వారా ప్రారంభిస్తారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల సుమారు 1,279 మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ అంది లబ్ధి చేకూరుతుంది.

భువనగిరి మండలం హనుమపురం గ్రామంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎదురుగా ₹2.03 కోట్లతో నిర్మించనున్న 'స్టోర్ కాంప్లెక్స్'కు, అలాగే వలిగొండ మండలం నర్సాపూర్ గ్రామంలో ₹3.52 కోట్లతో చేపట్టనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు.

ఈ కార్యక్రమాల అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత ప్రజలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు టీజీ ఎస్పీడీసీఎల్ యాదాద్రి భువనగిరి సర్కిల్ ఎస్ఈ (రాజు) సురేష్ తెలిపారు.

**ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్**



డిప్యూటీ సీఎం పర్యటనను పురస్కరించుకొని సోమవారం భువనగిరిలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి పర్యటించి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేష్‌తో మాట్లాడి, కార్యక్రమ నిర్వహణ, ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, పీసీసీ డెలిగేట్ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

- తహసిల్దారుకు వినతిపత్రం అందజేసిన ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్
- ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

యాదగిరిగుట్ట జూన్ 8 (వార్త వేదిక సూర్య) : అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల సమితి ఆధ్వర్యంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతూ తహసిల్దార్ గణేష్ నాయక్ కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువుకోలేని పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయని వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో లక్షలాదిమంది యువత ఉన్నత విద్య పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటి భర్తీ ప్రక్రియ మాత్రం ఆశించిన స్థాయిలో జరగడం లేదని దీంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు, అలాగే ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో అధ్యాపక కొరత, మౌలిక సమస్యలతో విద్యాసంస్థలను బలహీనపరిస్తున్నాయన్నారు. వెంటనే ఖాళీగా ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలకు బదులుగా శాశ్వత ఉద్యోగాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్, గీతా పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి గుండు వెంకటేష్, గోపగాని రాజు, ఏఐవైఎఫ్ మండల నాయకులు అనంతుల నరసింహ, రావుల శ్రీను, కంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళనైనా నాపై చేస్తున్న అరాచకాలను అరికట్టండి

- అరూరు సర్పంచ్ బాధితురాలు బూడిద మణెమ్మ ప్రెస్ మీట్
- ప్రెస్ మీట్‌లో పాల్గొన్న సిపిఎం సిపిఐ నాయకులు

వలిగొండ, జూన్ 8(వార్తా వేదిక సూర్య ) : దళిత మహిళనైనా నాపై అరూర్ సర్పంచ్ సుక్క ముత్యాలు చేస్తున్న అరాచకాలను ప్రభుత్వ అధికారులు స్థానిక భువనగిరి ఎమ్మెల్యే గారు జోక్యం చేసుకొని అరికట్టాలని బూడిద మణెమ్మ సర్పంచ్ బాధితురాలు అధికారులను ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుక్క ముత్యాలు గతంలో ఉపసర్పంచ్ గా ఉన్నప్పుడు నన్ను రెండు లక్షల రూపాయలు మొదట అడిగాడని నేను ఇవ్వకపోవడంతో చివరికి లక్ష రూపాయలైన ఇవ్వాలని డిమాండ్ చేశాడని నేను అడిగిన డబ్బులు ఇస్తే నీకు ప్లాటులో ఎలాంటి పంచాయతీ లేకుండా పరిష్కారం చేస్తానని చెప్పాడని నేను ఇవ్వకపోవడంతో నన్ను మానసిక వేదనకు గురి చేశాడని అయినా నేను అతనికి ఏ మాత్రం సహకరించకపోవడంతో నాపై కక్ష పెంచుకొని సర్పంచ్ గా గెలిచిన తర్వాత మా యొక్క ఫ్లాటు సమస్యను పెద్దదిగా చేస్తూ అనేకమందితో నా ప్లాటుపై తప్పుడు దరఖాస్తులు పెట్టించాడని నేను ఎన్నిసార్లు పర్మిషన్ కోసం దరఖాస్తులు పెట్టుకున్న వాటిని రాకుండా అడ్డుకోవడం గత నాలుగు రోజుల క్రితం నా ఇంటిపై దాడి చేసి నా యొక్క ఇంటి స్థలంలో ఉన్న నీటి ట్యాంకు మరియు విద్యుత్ కలెక్షన్ నల్ల కలెక్షన్ లాంటివి తొలగించి నన్ను అంధకారంలో ఉండే విధంగా తీవ్రమైన మానసిక ఇబ్బందులు గురి చేస్తున్నాడని ఇప్పటికైనా స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు జిల్లా స్థాయి అధికారులు స్పందించి అతడు నాపై చేస్తున్న అరాచకాలను నిలిపివేసే విధంగా తగు చర్యలు తీసుకొని నాకు ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇప్పించాలని కోరారు .సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ మహిళ సంఘం భవన నిర్మాణం ముసుగు పేరుతో మహిళల్ని రెచ్చగొడుతూ సర్పంచ్ చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని డిమాండ్ చేశారు బాధ్యత గల సర్పంచ్ పదవిలో ఉంటూ విచక్షణ కోల్పోయి వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలని సమాజం పట్ల వ్యక్తుల పట్ల, అధికారుల పట్ల గౌరవం లేకుండా స్థానిక ఎస్సై, మరియు ఎంపీడీవో లను ఉద్దేశిస్తూ మాట్లాడటం దుర్భషలాడటం చూస్తే ఆయనకున్న విజ్ఞత తొందరపాటును తెలియజేస్తున్నాయన్నారు సిపిఎం పార్టీగా లేదా సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ఎక్కడ ఎవరి వద్ద ఇంటి ప్లాట్ల విషయంలో కానీ, భూముల విషయంలో కానీ పంచాయతీలు పెట్టి డబ్బులు వసూలు చేసే చరిత్ర మాకు లేదని ఒకవేళ ఎవరినైనా అలా ఇబ్బందులు పెడితే వారిని తీసుకొని ముందుకు రావాలని తప్పుడు పనికిమాలిన మాటలు మాట్లాడితే సహించేది లేదని నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని హెచ్చరించారు ఆరూర్ గ్రామంలో బీసీ కాలనీలో ఉన్న మహిళలు వాస్తవాలను తెలుసుకోవాలని మహిళా సంఘం భవన నిర్మాణానికి సిపిఎం కానీ సిపిఎం నాయకులు కానీ అడ్డంకి కాదని వాస్తవాలు తెలియకుండా అవాస్తవాలను వాస్తవాలుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్న సర్పంచ్ తప్పుడు ప్రచారాన్ని




అర్థం చేసుకోవాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు.సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ సర్పంచ్ బాధ్యతతో హుందాతనంతో వ్యవహరించాలని మహిళ పై అగౌరవంగా మాట్లాడటం సబబు కాదని సమస్య పరిష్కరించాలని ధోరణి ఉండాలని సమస్యను పెద్దదిగా చేస్తూ కొత్త సమస్యలు సర్పంచ్ గా ఉన్న వ్యక్తి సృష్టించడం మంచిది కాదని గ్రామ అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని ఇప్పటికైనా సర్పంచ్ సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఐ జిల్లా నాయకులు పోలేపాక యాదయ్య, తెలంగాణ ఉద్యమ కారుల పోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కేవీపీస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం,సిపిఎం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,దొడ్డి బిక్షపతి,బూడిద సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# బుజిలాపురంలో పట్టపగలే చోరీ

- ఐదున్నర తులాల బంగారం, 33 తులాల వెండి అపహరణ.

మోత్కూరు, జూన్ 08 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలోహసోమవారం పట్టపగలు చోరీ జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి ఐదున్నర తులాల బంగారం, 33 తులాల వెండి ఆభరణాలతో పాటు నగదును అపహరించినట్లు బాధితులు తెలిపారు. బాధితులు మల్లిపెద్ది వెంకట్ రెడ్డి, భార్య పద్మ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం ఉదయం 11 గంటల సమయంలో వెంకట్ రెడ్డి వ్యవసాయ అవసరాల కోసం ఎరువులు తెచ్చేందుకు మోత్కూరుకు వెళ్లారు. గత మూడు రోజుల క్రితం ఆయన భార్య కూడాహోరె గ్రామానికి వెళ్లడంతో ఇంటికి తాళం వేసి వెళ్లాడు.



అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటన్నర సమయంలో తిరిగి ఇంటికి చేరుకోగా ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలు పగులగొట్టి ఉండటం గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు కుటుంబ సభ్యులను పిలిపించారు. అనంతరం ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువా తెరిచి ఉండటంతో అందులో భద్రపరిచిన నాలుగు తులాల బంగారు చంద్రహారం, అర తులం బంగారు బ్రాస్లెట్, అర తులం బంగారు ఉంగరాలు రెండు, అర తులం బంగారు కమ్మలు, మూడు తులాల వెండి గొలుసు, 30 తులాల వెండి పట్టాలు , రూ.5 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గ్రామంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను సేకరించి, అనుమానితుల కదలికలపై దర్యాప్తు చేపట్టారు. బాధితుడు మల్లిపెద్ది వెంకట్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.




# సదర్లాపురంలో ప్రజాపాలన



మోత్కూరు, జూన్ 08 ( వార్త వేదిక సూర్య ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రణాళిక కార్యచరణలో భాగంగా మండలంలోని సదర్లాపురంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ సర్పంచ్ మునుకుంట్ల నీలకంఠం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జ్యోతి,ఎంపీడీవో బాలాజీ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఏలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో వడ్డేమాన్ కీర్తి, పంచాయతీ కార్యదర్శి రమేష్,మిషన్ భగీరథ ఏఈ వివిధ శాఖల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు హామీలను వెంటనే నెరవేర్చాలి

- భాజపా డిమాండ్




మోత్కూరు, జూన్ 08 ( వార్త వేదిక సూర్య ): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో దివ్యాంగులు, వింతంతులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భాజపా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2016 దివ్యాంగులు హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తానని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు దాటిన నేటికీ జాడ పత్తా లేదన్నారు. ఎన్నికల హామీలో భాగంగా దివ్యాంగులకు, వింతంతులకు 6000 పెన్షన్ పెంపు వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు రాదరపు మల్లేశం, గుంటి సతీష్, నాయకులు సింగిరెడ్డి పురుషోత్తం రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు నాయిని ఉపేందర్ నాయకులు ముక్కాముల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



మోత్కూరు, జూన్ 08 (వార్త వేదిక సూర్య ): ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని మున్సిపల్ కమీషనర్ గోలుకొండ నర్సయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యచరణలు భాగంగా 11, 12 వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న, మెంట రమణ, వాడు అధికారులు సంధ్యారాణి, కిరణ్ మున్సిపల్, మెస్మా, పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**